క్లుప్తంగా

వైఎస్ఆర్ సీపీ అండగా ఉంటుంది



నివాళులర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: ఆత్మీయులను కోల్పోయినవారి కుటుంబాలకు వైఎస్ఆర్ సీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం వడమాలపేట మండలం కాయం గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకుడు బాబురెడ్డి తల్లి నరసమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆప్తులను కోల్పోయినా మనోధైర్యంతో ముందుకెళ్లాలని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

గంజాయిని నిర్మూలించండి



సీఐతో ఆర్గనైజేషన్ సభ్యులు

నగరి: గంజాయిని పూర్తి స్థాయిలో నిర్మూలించాలని ఇంటర్నేషనల్ హ్యూమానిటీ అండ్ మీడియా ఆర్గనైజేషన్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సలీం సీఐ మహేశ్వర్‌ను కోరారు. సోమవారం స్థానిక ఆర్గనైజేషన్ సభ్యులతోపాటు సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన దుశ్శాలువాలతో సత్కరించి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలైన వాళ్ల మీద చర్యలు తీసుకోవాలని, బైక్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐహెచ్ఎంఓ సభ్యులు మనో, ఏఆర్ఆర్ అలీ, ప్రతాప్, ఈఎం కుమార్, ఎస్ఎం సిరాజ్, జాకీర్ హుస్సేన్, ఎస్‌కే ముబారక్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న జనసేన శ్రేణులు

నగరి: పట్టణ పరిధిలోని టవర్‌క్లాక్ సెంటర్‌లో జనసేన పార్టీ శ్రేణులు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని పేదలకు అన్నదానం చేశారు. పుట్టిన రోజు కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కోమల, మెరుపుల మహేష్, ఉపేంద్ర, దేవా తదితరులు పాల్గొన్నారు.

అప్పలాయగుంటలో తిరుమల లడ్డూలు



ప్రారంభమైన లడ్డు కౌంటర్

పుత్తూరు: వడమాలపేట మండలం అప్పలాయగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో సోమవారం తిరుమల లడ్డు విక్రయాల కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఒక్కో లడ్డూ రూ.50 వంతున ఒకరికి 5 లడ్డులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు 500 లడ్డుల మేర అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. శనివారం, ప్రత్యేక పర్వదినాల్లో అదనంగా లడ్డులను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటసుబ్బయ్య

వెదురుకుప్పం: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ఎస్ఐ వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం వైఎస్ఆర్ సీపీ నాయకులు ఎస్ఐను కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తమకు ఎవరూ వ్యతిరేకం కాదని చట్టం ప్రకారం తాను నడుచుకుంటామన్నారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, యువత కన్వీనర్ గణపతిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ధనుంజయరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, గోవిందన్, రెడ్డి సంఘం అధ్యక్షుడు దేవరాజా రెడ్డి, నాయకులు పురందర్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి, పుత్తూరులో నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ సీపీ శ్రేణులు, నింద్రలో మహానేత వైఎస్ఆర్ వర్ధంతి, మాధవరంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు, శ్రీరంగరాజపురం: వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి











మరపురాని మహానేత వైఎస్ఆర్

నగరి: జోహార్... రాజన్నా జోహార్ అంటూ వైఎస్ఆర్ సీపీ నేతలు దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. ప్రతి మది.. మహానేత గుర్తు అని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఓంశక్తి ఆలయం సమీపం బైపాస్ సర్కిల్‌లోని మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి, మండలంలోని దామరపాకం సచివాలయం సమీపం ఉన్న మహానేత విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ అంటే తెలుగు ప్రజల ఎమోషన్, తెలుగు ప్రజలకు వైఎస్ఆర్ అంటే అఫెక్షన్ అన్నారు. ఆయన భౌతికంగా మనకు దూరం అయివుండవచ్చుని ప్రతి గడపకు, ప్రతి హృదయానికి దగ్గరగానే ఉంటారన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేశారన్నారు. వైఎస్ఆర్ ఆశయాల కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొని జగనన్న మహానేత పాలనను అందించారన్నారు. గత ఎన్నికల్లో ఏం జరిగిందో రాష్ట్ర ప్రజలే ఇంకా తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికలు తారుమారు కావడాన్ని ఎవరూ అర్థం చేసుకోలేకపోతున్నారన్నారు. మళ్లీ వైఎస్ఆర్ సీపీని అధికారంలోకి తేవడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్లు బాలన్, వెంకటరత్నంరెడ్డి, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సత్రవాడ, బుగ్గఅగ్రహారం, తడుకుపేట గ్రామాల్లో స్థానిక నాయకులు మహానేతకు నివాళులర్పించారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: మరపురాని మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ లత అన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం మండల కార్యాలయ సముదాయం ఆవరణలోని వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనుంజయ వర్మ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు గ్రామాల్లో వైఎస్ఆర్ సీపీ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, వైస్ ఎంపీపీ మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ పట్నంప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, వెంకటేష్, అమీద్, శేషాద్రి, ధనశేఖర్‌యాదవ్, రఫీ, వెంకటరత్నం, ఆర్.సుబ్రమణ్యం, గోపి, మోహనమ్మ, అంబిక, లోకనాథ నాయుడు, మురళీకృష్ణ, స్టీఫెన్, శేఖర్, ప్రభాకర్ రెడ్డి, పవన్‌కుమార్, జేమ్స్, ఆనందయ్య, ధన్‌రాజ్, శోభన్‌బాబు, చిరంజీవిరెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసులు, విజయ్, ప్రేమనాథరెడ్డి పాల్గొన్నారు.





దామరపాకం గ్రామంలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆర్కే రోజా, వడమాలపేటలో నివాళులర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరులో...

పుత్తూరు: మంచికి మారుపేరుగా చరిత్ర పుటల్లో నిలిచిపోయిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వడమాలపేటలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు నందయ్య, సురేష్‌రాజు, లోకేష్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మునిశేఖర్, గాంధీ, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు. పుత్తూరు పట్టణం పున్నమి సర్కిల్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎ.హరి, వైస్ చైర్మన్ శంకర్, ఇతర వైఎస్ఆర్ సీపీ నేతలు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ మునివేలు, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, దిలీప్‌మొదలి, లారీ మోహన్, మోహన్‌రెడ్డి, కడియాలనాయుడు, సుబ్రమణ్యం, లక్ష్మణమూర్తి, రాజయ్య, శేఖర్ పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నింద్ర బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జగనన్న కాలనీ, కర్చరవేడు, కొప్పెడు, ఇరుగువాయి గ్రామాల్లో విగ్రహాలకు వైఎస్ఆర్ సీపీ నాయకులు నివాళులర్పించారు. ఎంపీపీ దీప, శ్యామ్‌లాల్, శుభా, అనిల్, విజేష్, బాబురెడ్డి, వేణురాజు, శివయ్య, రామచంద్రయ్య, వీరయ్య, మునిరాజ్, వెంకటేష్, రామచంద్రారెడ్డి, సత్యరాజ్ పాల్గొన్నారు.

విజయపురంలో...

విజయపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని వైఎస్ఆర్ సీపీ నాయకుడు మాధవరం నాగరాజు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పన్నూరు సబ్‌స్టేషన్, మాధవరం, పన్నూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. అలాగే మరికొన్ని గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, అన్నదానం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములురెడ్డి, ప్రభాకర్, సాయిరెడ్డి, తిరుమల, అబ్రహాం, ఇసాక్, గణపతిరెడ్డి, నార్పరాజు, అడ్వొకేట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో...

వెదురుకుప్పం: మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపల్లం, జక్కిదొన, గంటావారిపల్లె, దేవళంపేట గ్రామాల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు వైఎస్ఆర్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మనాభరెడ్డి, రామయ్య, బండి హేమసుందర్‌రెడ్డి, బట్టే సుబ్రమణ్యం, పురుషోత్తం, గోవిందయ్య, భువనేశ్వరి, వెంకటేశ్, శివాజి, గణపతిరెడ్డి, సరేష్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి ఉమాచంద్రారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ధనుంజయరెడ్డి, పెద్దిరెడ్డి, గోవిందన్, దేవరాజా రెడ్డి, పురంధర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కీర్తి అజరామరం

గంగాధరనెల్లూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కీర్తి అజరామరమని మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మునిరాజారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు అన్నారు. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహం వద్ద భారీ పూలమాల వేసి, పాలాభిషేకం చేసి, నివాళులర్పించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంకటేష్ రెడ్డి, గోవింద్ రెడ్డి, బీసీ సుబ్రహ్మణ్యం, ఏకాంబరం, అలీ షేర్ ఖాన్, నందనూరు సురేష్‌రెడ్డి,పుష్పరాజ్, శేఖర్, కేశవరెడ్డి, మణి, జగదీష్ బాబు పాల్గొన్నారు.

- మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాజనీతిజ్ఞుడు జిల్లా వైఎస్ఆర్ సీపీ నేత డాక్టర్ హరికృష్ణ కొనియాడారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కృష్ణరెడ్డి, భీమ శంకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో...

పాలసముద్రం: జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ సుందరాజు ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనబంధుపురం గ్రామస్తులు చర్చి ఆవరణంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బలిజకండ్రిగ, రాచపాళెంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్.శివప్రకాష్ రాజు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందరాజు, సర్పంచ్ మహేష్, అయ్యప్ప, అనురేఖ, పుత్తూరు కేశవరెడ్డి, వడివేలురెడ్డి, ఆరుముగం, సుబ్రమణి, కుట్టి, చిన్నబ్బరాజు, షణ్ముగరెడ్డి, రవిరెడ్డి, గోపాల్, వేణు, మనోహర్, నారాయణస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు: వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కామసాని విజయకుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మహాసముద్రం సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పెనుమూరు, గొడుగుమానుపల్లె, కలవగుంట, గుంటిపల్లె, తోకలచేను, పెద్దరాజుపల్లె, చిప్పారపల్లె, ఉగ్రాణంపల్లె గ్రామాల్లో వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి యాదవ్, గోవిందరెడ్డి, దూది మోహన్, చక్రవర్తి నాయుడు, ఆమీన్, సుబ్రమణ్యం, జమున, కృష్ణారెడ్డి, కండిగ మధు, మనోహర్, పులిచెర్ల ఈశ్వర్‌రెడ్డి, నక్కా సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ప్రదాత రాజన్న

శ్రీరంగరాజపురం: వైఎస్ఆర్ సంక్షేమ పథకాల ప్రదాత అని మండల కన్వీనర్ మణి అన్నారు. మండల కేంద్రం వద్ద, యూత్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో 49కొత్తపల్లిమిట్టలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్నదానం నిర్వహించారు. జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, మాజీ కన్వీనర్ అనంతరెడ్డి, కుప్పయ్య, దిలీప్‌రెడ్డి, జనార్ధన్, యుగంధర్, సుధ, శేషు, హరి, బాబు పాల్గొన్నారు.











సత్రవాడలో మహానేత విగ్రహం వద్ద నివాళి, బుగ్గ అగ్రహారంలో మహానేత విగ్రహం వద్ద..., తడుకుపేటలో..., వెదురుకుప్పం: పాతగుంటలో వైఎస్ఆర్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు, పాలసముద్రం: వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వెదురుకుప్పం: తిరుమలయ్యపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి వైద్యం కోసం 160 మంది వచ్చినట్లు వైద్యాధికారి సురేఖ తెలిపారు. ప్రధానంగా రక్త పరీక్షలు చేసి వ్యాధులను నిర్ధారించారు. ఇందులో బీపీ, షుగర్, డెంగ్యూ, జలుబు, తలనొప్పి, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, థైరాయిడ్, మలేరియా, కడుపు నొప్పి వ్యాధులకు సంబంధించి రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, దాసరి సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కోలా జయచంద్ర, స్థానిక నేతలు రామకృష్ణారెడ్డి, మొగిలయ్య, గుణశేఖర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు మందులు పంపిణీ

పన్నూరులో జీర్ణోద్ధరణ కుంభాభిషేకం

విజయపురం: పన్నూరు గ్రామంలో వెలసిన శ్రీవర సిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం జీర్ణోద్ధరణ కుంభాభిషేకం నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతిపూజ, కరిగోలం, పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు భక్తులకు స్వామివారి ప్రసా దం అందించారు. అనంతరం టీటీడీకి చెందిన ధర్మప్రచార పరిషత్ సంకీర్తన గాయకులు కె.రమావేది, ఆర్.శ్రీనివాసులు, పి.మురళీకృష్ణ, పి.రామచంద్రన్, సి.యుగంధర్, ఎ.నీలకంఠం భక్తులకు సంకీర్తనలు వినిపించారు. అనంతరం రాత్రి స్వామి విగ్రహాన్ని పూలవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి, మొక్కులు తీర్చుకొన్నారు.



పన్నూరులో సంకీర్తన కార్యక్రమం

పోత పాలు వద్దు.. తల్లిపాలే ముద్దు

కార్వేటినగరం: చిన్నపిల్లలకు పోత పాలకన్నా తల్లి పాలే మిన్న అని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మసునంద అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాలయం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ వేడుక కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలింతలకు అనీమియా, పోషకాల లోపం లేకుండా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆకు కూరలు తీసుకోవాలని తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే బిడ్డకు తల్లిపాలే పట్టాలని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. బాలింతలకు 6 నెలల నుంచి 3 సంవత్సరాల వరకు ప్రభుత్వం అందించే బాలామృతాన్ని క్రమం తప్పకుండా ఇవ్వాలని, గర్భవతులకు కూడా అంగన్‌వాడీ నుంచి అందించే పోషకాహారాన్ని తీసుకుని రక్తహీనత నుంచి బయటపడాలని పేర్కొన్నారు. అనంతరం బాలింతలకు, గర్భవతులకు పోషకాహారం అందించారు. అదే విధంగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలోని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ వీఎం శ్రీలత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఇందిరా, శామిని, అంగన్‌వాడీ కార్యకర్త స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



పోషకాహార వినియోగంపై ర్యాలీ

పుత్తూరులో జాతర సందడి

పండుగ అంటే జాతరే! తెలుగు నాట ఎన్ని పండుగలు వచ్చినా సరే జాతర కథే వేరంటారు పాతతరం పెద్దలు. అంటు వ్యాధులు ప్రబలకుండా, కరువు కాటకాలు లేకుండా, వర్షాలు సమృద్ధిగా కురుస్తూ, పంటలతో పొలాలు కళకళలాడుతూ సుఖసంతోషాలతో జీవించేలా దీవించమ్మా అంటూ ప్రజలంతా కలిసికట్టుగా గంగమ్మకు చేసే పూజలే జాతర. నేటితరం యువత సైతం గంగమ్మ శక్తిని గుర్తించి జాతర వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. గంగ జాతర విశిష్టతను గుర్తించిన గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం తిరుపతి గంగ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన విషయం విదితమే.

- నేడు పుత్తూరు గంగ జాతర చాటుబండి
- గంగమ్మ దర్శనం రేపు
- ఏర్పాట్లు పూర్తి చేసిన జాతర కమిటి



గంగమ్మ తల్లి ప్రతిమలు



గెరిగ ఊరేగింపు

పుత్తూరు: గ్రామ దేవత గంగమ్మ జాతరను పుత్తూరు ప్రజలు ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఏటా శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మీవ్రతంతో పాటు శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజుల స్వామి తిరునాళ్ల తర్వాత పుత్తూరు జాతర నిర్వహించడం ఆనవాయితీ. గత నెల 27 మంగళవారం గ్రామ దేవత ఆరేటమ్మకు పాలాభిషేక బ్రహ్మోత్సవం నిర్వహించారు. అదేరోజు రాత్రి గంగ జాతర చాటింపు వేశారు. ఈ నెల 1 నుంచి గెరిగ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. 3వ తేదీ మంగళవారం రాత్రి 8 గంటలకు చాటుబండి ఊరేగింపు నిర్వహించనున్నారు. 4వ తేదీ బుధవారం స్థానిక బజారు వీధిలోని నాలుగు వీధుల కూడలిలో గంగమ్మను ప్రతిష్టించి జాతర నిర్వహిస్తారు. ఇందుకోసం బజారు వీధిలోని నాలుగు వీధుల కూడలి వద్ద చలువ పందిళ్లు, వాటికి వస్త్రాలంకరణ, అమ్మవారి ఆలయానికి ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణలు, ఇరువైపులా క్యూలైన్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలోని ప్రధాన కూడళ్లో వేపాకు తోరణాలు, అమ్మవారి ప్రతిమలతో కూడిన విద్యుత్ దీప కటౌట్లతో పట్టణంలో జాతర సందడి సంతరించుకొంది.

చాటుబండి ప్రత్యేకత

మంగళవారం రాత్రి 8 గంటలకు బజారు వీధిలోని గంగమ్మ ఆలయం నుంచి నిర్వాహకులు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా బయల్దేరి కాపు వీధిలోని కేశావాచారి కుటుంబం వారు తయారు చేసిన చాటుబండికి పూజలు చేస్తారు. అక్కడ నుంచి చాటుబండిని తీసుకొని మండపం వద్ద ఉంచి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆరేటమ్మ ఆలయం వద్దకు వెళ్లి పసుపు కుంకుమ సమర్పిస్తారు. తిరుగు ప్రయాణంలో దివిలి వెంక్రటాయులు మందడి కుటుంబం వారు చాటుబండి బలిదానం నిర్వహిస్తారు. అక్కడ నుండి కుమ్మరి కన్నయ్య ఇంటికి వెళ్లి గంగపెట్టి తీసుకొని మండపం వద్దకు చేరుకుంటారు. అక్కడ అన్నంతో దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం చాటుబండిని మంగళ వాయిద్యాలు, బాణాసంచా నడుమ కాపువీధి, బాజారువీధి, నగరం రోడ్డు, అమ్మోరుగుంట వీధుల్లో ఊరేగిస్తారు. అర్ధరాత్రి అమ్మోరుగుంట నుంచి మట్టిని సేకరించి ఆలయం వద్దకు తీసుకొస్తారు. బుధవారం తెల్లవారుజామున అమ్మవారి ప్రతిమను సిద్ధం చేస్తారు.

గెరిగ ఊరేగింపు

గంగ జాతరను పురస్కరించుకొని ఆదివారం నుంచి బుధవారం వరకు 4 రోజుల పాటు గెరిగ పట్టణంలోని ప్రతి వీధిలో తిరుగుతుంది. ఇలా ప్రతి వీధిలోకి గెరిగ వెళ్లిరావడం కోసం రెండు గెరిగలు చెరోపక్కన తిరుగుతాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగే గెరిగకు ఇంటింటి వద్ద కర్పూర హారతులిచ్చి కొలుస్తారు.

ముత్యాల హారతితో నిమజ్జనం

బుధవారం రాత్రి 7 గంటలకు కాపువీధిలో పాట కచ్చేరి నిర్వహిస్తారు. 9 గంటలకు బెస్త సంఘం వారు గంగమ్మకు ముత్యాల హారతి ఇస్తారు. దీంతో జాతర పరిసమాప్తి అవుతుంది. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి అమ్మోరుగుంటలో నిమజ్జనం చేస్తారు.

తొలి పూజ ఇలా..

బుధవారం ఉదయం 4 గంటలకు అమ్మవారి ప్రతిష్ట అనంతరం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీగా కోడి, మేకపోతు, దున్నపోతులను బలిదానం చేయడంతో అమ్మవారు కనులు తెరుస్తారు. అమ్మవారి తొలి హారతిని బెస్త సంఘం పినపెద్దకు ఇస్తారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొంటారు. మధ్యాహ్నం 1 గంటకు సాక్ష్యాకం కులస్తులు నగరి కుంభం వేస్తారు.

సచివాలయ ఉద్యోగులను వేధించొద్దు



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

పుత్తూరు: ఫించన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగులను జిల్లాలోని కొంత మంది అధికారులు వేధింపులకు గురిచేయడాన్ని నిరసిస్తూ జిల్లా సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా మాట్లాడుతూ రాత్రి 12 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించి సూర్యోదయంలోపే పూర్తి చేయాలని పరుగులు పెట్టించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొంత మంది అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి వేధింపులు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘ నాయకులు చంద్రకుమార్, సతీష్, అరుల్, హేమంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అరుణగిరిపై అభిషేక పూజలు

వెదురుకుప్పం: డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. భక్తిప్రపత్తులతో పూజలు చేశారు.